గౌరవనీయ న్యాయమూర్తి

శ్రీ.టి.వినోద్ కుమార్

**రిట్ పిటిషన్ సంఖ్య: 10429/2020**

**ఉత్తర్వు:-**

పిటిషనర్ ప్రస్తుత రిట్ పిటిషన్ ను ఈ క్రింది ఉపశమనమును ఇప్పించవలెనని కోరుచూ, దాఖలు చేసెను:

" సరియైన రిట్, ఉత్తర్వు లేక ఆదేశము ప్రత్యేకించి మాండమస్ తరహా రిట్ ను జారీ చేసి, అధికార ప్రతివాదులు, ముఖ్యముగా మూడవ ప్రతివాది, ఐపిసి లోని విభాగములు 498(ఎ), 323, 504, 506 క్రింద మరియు వరకట్న నిరోధక చట్టములోని విభాగములు 3 మరియు4 క్రింద ఐ.టి.కారిడార్, సైబరాబాద్ వారి వద్ద, నమోదు చేసిన ఎఫ్ఐఆర్ను పురస్కరించుకొని, తేది. 13-10-2011నాటి పాస్ పోర్ట్ పిఐఎన్ డి జె8965303, తేది.20-10-2021 వరకు అమలులో ఉండదగిన దానిని స్వాధీన పర్చుకొనుట, చట్ట విరుద్ధమనియూ, నిరంకుశమనియూ, సి.ఆర్.పి.సి.లోని నిబంధనల ఉల్లంఘనమనియూ, పౌరుడు యధేచ్ఛగా తిరుగుటకు గల ప్రాథమిక హక్కుకు భంగకరమనియూ, తీర్మానించవలెను.

2. శ్రీ కె.వెంకటరెడ్డి- పిటిషనర్ తరపు న్యాయవాది యొక్కయూ, శ్రీ ఎ.మనోజ్ కుమార్, సహాయ ప్రభుత్వ న్యాయవాది (హోమ్) యొక్కయూ వాదనలు విన్నాను. కక్షిదారుల తరపు ఇరువురి న్యాయవాదులు సమ్మతితో వీడియో కన్ఫెరెన్సింగ్ ద్వారా వర్చుయల్ విధానములో రిట్ పిటిషన్ పరిష్కారము కొరకు తీసుకొనబడెను.

3. పిటిషనర్ దాఖలు చేసిన కేసులోని వాస్తవములు సంక్షిప్తముగా ఈ విధముగా నున్నవి. పిటిషనర్ బైరెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి మరియు ప్రస్తుత పిటిషన్ లోని నాల్గవ ప్రతివాది శ్రీమతి బైరెడ్డి కీర్తి యొక్క వివాహము తేది.07-05-2017 నాడు జరిగినది. తదుపరి, నాల్గవ ప్రతివాది పిటిషనర్ ను దాదాపు 2 నెలలు తర్వాత కలిసినది. ఆ సమయములో ఆమె జర్మనీలో పని చేయుచున్నదని తెలిపినది. కొంత కాలము పిటిషనర్ మరియు నాల్గవ ప్రతివాది సంతోషముగా గడిపిరి. ఆ సమయములో పిటిషనర్ మరియు నాల్గవ ప్రతివాది ఐరోపా అంతా తిరుగుచూ, 11 దేశాలలో పర్యటించిరి.

4. పిటిషనర్ కేసు ఏమనగా; కొంత కాలము గడిచిన తర్వాత ప్రతివాది యొక్క వైఖరిలోనూ, ప్రవర్తనలోనూ మార్పు వచ్చెను; అది పిటిషనర్ మరియు నాల్గవ ప్రతివాది మధ్య విభేదాలకు దారి తీసెను. మరియు చివరకు నాల్గవ ప్రతివాది పిటిషనర్ ను వదిలి పెట్టి, జూన్, 2018వ సంవత్సరములో ఇండియాకు తిరిగి వచ్చెను.

5. పిటిషనర్ మరలా తెలిపిన దేమనగా, నాల్గవ ప్రతివాది ముందుగా పోలీసు అధికారులను ఆగష్టు, 2018లో కలిసి, పిటిషనర్ కు వ్యతిరేకముగా ఫిర్యాదును ఇచ్చెను, పోలీసు వారు వారి ప్రాధమిక పరిశోధనలో పిటిషనరుకు వ్యతిరేకమైన సంగతి, ఏది కనుగొనలేదు. కానీ, నాల్గవ ప్రతివాది కోరుటను బట్టి, పిటిషనర్ మరియు నాల్గవ ప్రతివాది ఎల్.బి.నగర్, హైదరాబాద్ లోని ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్, రంగా రెడ్డి జిల్లా కోర్టుకు వెళ్ళవలసి వచ్చెను. అక్కడ కోర్టు వారు పిటిషనర్ మరియు నాల్గవ ప్రతివాది సంతోషముగా జీవించుటకు సూచనలిచ్చిరి. అయిననూ, అట్టి సూచనలకు నాల్గవ ప్రతివాది అంగీకరించనందున, పిటిషనర్ మరియు నాల్గవ ప్రతివాది యొక్క వివాహములో సఖ్యత కుదరని పరిస్థితి ఏర్పడెను. నాల్గవ ప్రతివాది పిటిషనర్ తో వైవాహిక జీవితము గడుపుటకు ఇష్టపడనందున, పిటిషనర్ తన న్యాయవాది ద్వారా, తేది. 13-07-2019న లీగల్ నోటీసు ఇప్పించి, పరస్పర సమ్మతితో విడాకులు తీసికొనే సఖ్యమైన పరిష్కారము కొరకు ప్రతివాది ముందుకు రావలెనని తెలిపెను. మరియు పిటిషనర్ తెలిపినదేమనగా, నాల్గవ ప్రతివాది అట్టి నోటీసుకు స్పందించనందున, పిటిషనర్ నాల్గవ ప్రతివాది నుండి విడాకులు కోరుచూ, హైదరాబాదులోని సంబంధిత కోర్టులో పిటిషన్ ను దాఖలు చేసెను.

6. పిటిషనర్ ఈ విధముగా మరల తెలిపెను. పిటిషనర్ విడాకుల కొరకు పిటిషన్ దాఖలు చేసెనని నాల్గవ ప్రతివాది తెలిసికొని, ప్రతివాది-పోలీసు అధికారులను కలిసి, పిటిషనరుపై తేది. 01-10-2019 నాడు ఫిర్యాదును ఇచ్చెను. నాల్గవ ప్రతివాది ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రతివాది- పోలీసు ఆధారిటీస్, ఐపిసి లోని విభాగములు 452, 352, 506, విభాగము 34తో కలిపి, ఆ విభాగముల క్రింద 01-01-2019న

ఎఫ్ ఐ ఆర్ సంఖ్య.716/2019గా నమోదు చేసెను. తదుపరి, నాల్గవ ప్రతివాది 3వ ప్రతివాది– అధికారిని కలిసి పిటిషనర్ మరియు అతని తల్లిదండ్రులకు వ్యతిరేకముగా తేది.28-11-2019 నాడు ఫిర్యాదును దాఖలు చేసెను. ఆ ఫిర్యాదు ఆధారంగా 3వ ప్రతివాది–అధికారి ఐపిసి లోని విభాగాలు 498(ఎ), 323, 504, 506 మరియు వరకట్న నిరోధక చట్టము 1961 లోని విభాగాలు 3 మరియు 4 క్రింద ఎఫ్ఐఆర్ సంఖ్య.111/2019గా నమోదు చేసెను.

7. పిటిషనర్ ఇంకనూ ఇట్లు తెలిపెను. పిటిషనర్ తన ఉద్యోగ విధులను యుఎస్.ఎ.లో నిర్వర్తించు చుండగా, 3వ ప్రతివాది ఆఫీసు నిర్వర్తించు చుండగా, 3వ ప్రతివాది ఆఫీసు నుండి పిలుపు వచ్చెను. నాల్గవ ప్రతివాది ఫిర్యాదు ఇచ్చెననియు, ఆ ఫిర్యాదు ఆధారంగా పిటిషనరుకు వ్యతిరేకముగా కేసు నమోదు చేయబడినదనీ, 3వ ప్రతివాది– అధికారి సమక్షములో ప్రతివాది హాజరు కావలెనని దాని సారాంశము. దానికి, తాను యు.ఎస్.ఎ.లో ఆ సమయములో ఉన్నందున తేది. 02-03-2020 నాడు హైదరాబాదుకు రావాలని తలంచుచున్నాని పిటిషనర్ సమాచారమిచ్చెను.

8. పిటిషనర్ తేది.02-03-2020 నాడు ఇండియాకు వచ్చిన వెంటనే 3వ ప్రతివాది– అధికారిని తేది.04-03-2020 నాడు కలిసేనని తెలిపెను. 04-03-2020 నాడు పిటిషనర్ 3వ ప్రతివాది – అధికారిని కలిసినప్పటికి మూడవ ప్రతివాది– అధికారి స్పందించలేదు. ఇంతలో తన ఉద్యోగ యజమాని పిటిషనరును యు.ఎస్.ఎకు తిరిగి రమ్మని పిలిచెను. అందువలన పిటిషనర్ తేది.16-03-2020 నాడు యు.ఎస్.ఎ కు వెళ్ళుటకు సిద్ధపడెను. మరియు పిటిషనర్ యొక్క బంధువు వివాహము

11-3-2020నాడు బెంగుళూరులో జరగానైయుండగా, పిటిషనర్ బెంగుళూరులో జరగానైయుండగా, పిటిషనర్ బెంగుళూరు వెళ్ళి ఆ వివాహమునకు హాజరై అక్కడి నుండి నేరుగా యుఎస్ఏ వెళ్ళాలని అనుకోనెను. ఆ విధంగా, తేది.16-03-2020 నాడు పిటిషనర్ యుఎస్.ఎకు వెళ్ళుటకు బెంగుళూరు విమానాశ్రయముకు వెళ్ళగా, విమానాశ్రయ అధికారులు మూడవ ప్రతివాది- పోలీసు అధికారి ఇచ్చిన నిఘూ నోటీసు గూర్చి సమాచార మిచ్చి, పిటిషనరును విమానాశ్రయములో నిలిపి వేసి, బెంగుళూరు స్థానిక పోలీసు ద్వారా 3వ ప్రతివాది అధికారులకు అతనిని అప్పగించిరి, అట్లు మూడవ ప్రతివాదికి అప్పగింపబడిన తర్వాత పిటిషనరుకు తేది.16-03-2020 నాడు సి.ఆర్.పి.సి.లోని విభాము 41 (ఎ) క్రింద పిటిషనరుకు నోటీసు నిచ్చిరి. మరియు 3వ ప్రతివాది ఆఫీసులో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ సంఖ్య.111/2019ను పురస్కరించుకొని, తేది.13-10-2011నాడు మంజూరు చేసిన పాస్ పోర్ట్ సంఖ్య. పిఐఎన్.డి.జె8965303ను స్వాధీన పర్చుకొనిరీ.

9. పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపినదేమునగా, తర్వాత పైన తెల్పిన నేరములో పిటిషనరుకు బెయిల్ మంజూరు చేసిరి. మరియు అట్టి నమోదు కాబడిన నేరమునకు వ్యతిరేకముగా, క్వాష్, పిటిషన్ నెం. దాఖలు చేయగా, అది ఇంకనూ పరిష్కరించ బడలేదు. మరియు పిటిషనర్ యొక్క పాస్ పోర్టును 3వ ప్రతివాది పోలీసులు ఇంత వరకు అతనికి తిరిగి  ఇవ్వలేదు. ప్రతివాది పోలీసు వారికి పాస్ పోర్టును నిలిపి వేసే అధికారము లేదని పిటిషనర్ గట్టిగా తెలిపెను. అందువలన పాస్ పోర్టును నిలిపి వేయుట, పాస్ పోర్టును రద్దు చేయుటయే అనియు, అట్టి అధికారము పాస్ పోర్ట్ ల చట్టము, 1967 క్రింద పాస్ పోర్టు అధికారులకు మాత్రమే ఉన్నదని తెలిపెను. కాబట్టి,

పిటిషనర్ యొక్క పాస్ పార్టును అతనికి తిరిగి ఇవ్వాలని 3వ ప్రతివాదికి, ఆదేశాలివ్వమని పిటిషనర్ వేడుకొనెను.

10. నమోదు చేయబడిన నేరమునకు సంబంధముగా, ప్రతివాది పోలీసు అధికార్లకు, పాస్ పోర్టును స్వాధీన పర్చుకొనే అధికారము లేదని పిటిషనర్ తరపు న్యాయవాది నొక్కి చెప్పెను. పాస్ పోర్ట్ను స్వాధీన పర్చుకొనే అధికారము, పాస్ పోర్టుల చట్టము, 1967 క్రింద పాస్ పోర్ట్ అధికారులకు మాత్రమే గలదని, అట్టిది ప్రత్యేక చట్టము కావున, 3వ ప్రతివాది పాస్ పోర్టును స్వాధీన పర్చుకొని, మార్చి, 2020 నుండి దానిని నిలిపి వేయుట పాస్ పోర్టు చట్టము, 1967లోని నిబంధనలకు వ్యతిరేకమనియు, పిటిషనర్ విదేశమునకు యధేచ్చగా ప్రయాణించకుండా అడ్డగించుట వలన అతనికి ప్రాధమిక హక్కుకు భంగము కలిగించుచున్నాడని మనవి చేసెను. అతని వాదనకు బలము చేకూర్చుటకు, పిటిషనర్ తరపు న్యాయవాది మద్రాసు ఉన్నత న్యాయస్థానము వారు 'అరోకియా జేయా బాలన్ వర్సెస్, రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్, చెన్నై మరియు ఇతరులు కేసులో తేది.15-09-2014 నాడు జారీ చేసిన తీర్పుపై ఆధారపడెను.

11. దానికి భిన్నముగా, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తేది.09-07-2020 నాడు పోలీసు ఇన్స్ పెక్టర్, డబ్ల్యూ పి.ఎస్. గచ్చిబౌలి, సైబరాబాద్, కమిషన రేట్ వారి సంతకముతో జారీ చేసిన లిఖిత బోధనలపై ఆధారపడి, తీక్షణముగా వాదించుచు తెలిపినదేమనగా, ఐపిసిలోని నిబంధనల ప్రకారము సెక్షన్ 498(ఎ) మరియు మిగతా నిబంధనల ప్రకారము మరియు వరకట్న నిరోధక చట్టములోని విభాగములు 3 మరియు 4 క్రింద పిటిషనరుకు వ్యతిరేకముగానేరము నమోదు చేయబడేననియూ,

పిటిషనరుపై మోపబడిన అట్టి నేరములు తీవ్రమైన స్వభావము గలవానియూ, రిట్ అఫిడవిట్ లో పేర్కొన్న విషయాలు స్వయం ప్రయోజనము కొరకు తెలిపినవనియూ వాదించెను.

12. తేది.10-03-2020 నాడు సి.ఆర్.పి.సి.లోని విభాగము 41(ఎ) క్రింద పిటిషనరుకు నిటీసు జారీ అయిన తర్వాత, పిటిషనర్ సంబంధిత కోర్టు యొక్క అధికార పరిధి నుండి దాటిపోవుటకు ప్రయత్నించుచున్నాడని, హైదరాబాద్ నివాసి అయినప్పటికి, పిటిషనర్ బెంగుళూరు విమానాశ్రయము నుండి విమానములో దేశము నుండి ఎగిరిపోవుటకు ప్రయత్నించుచున్నాడని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు వాదించెను.

13. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు మరియు ఇట్లు వాదించెను; పాస్ పోర్టు చలనము కలిగిన ఆస్తి కాబట్టి, సి.ఆర్.పి.సి.లోని విభాగము సంఖ్య.102 క్రింద పాస్ పోర్టును స్వాధీనము చేసికొనుటకు ప్రతివాది- పోలీసులధికార్లకు కేసు పరిశోధన చేయుట కొరకు, అధికార మియబడినది. తన వాదనకు బలము కలుగుటకై, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు ‘నెవేదా ప్రాపార్టీస్ కేసులో గౌరవనీయ సుప్రీం కోర్టు వారు స్థిరాస్తికి చెందిన క్రయ పత్రములు (సెల్ డెడ్స్) లేక క్రయ దస్తావేజులును సిఆర్ పిసిలోని సెక్షన్ 102 క్రింద చేసుకోవచ్చని వెలువరించిన తీర్పుపై ఆధార పడెను.

14. ప్రభుత్వ సహాయ న్యాయవాది మరల తెలిపినదేమనగా, ప్రతివాది- పోలీసు అధికార్లు ఏదైనా స్వాధీన పర్చుకొనినపుడు దానిని కోర్టుకు అప్పగించి, స్వాధీన

నివేదికను తయారు చేసి, చేసెదరు. ఏదేని పాస్ పోర్టు లేక అటువంటి పత్రములను స్వాధీనము చేసికొనినపుడు, పాస్ పోర్ట్సు చట్టము, 1967 లోని విభాగము సంఖ్య.10ఎ ప్రకారము అట్టి పత్రములను, స్వాధీనము నివేదికతో పాటు స్వాధీన పర్చుకొనిన తేది నుండి 4 వారాల గడువు లోపున సంబంధిత కోర్టునకు అప్పగించవలెను.

15. ప్రభుత్వ సహాయ న్యాయవాది, ఈ కోర్టు వారు డబ్ల్యూ.పి.సంఖ్య. 22956/2019లోని ఐ.ఎ.సంఖ్య.1/2019లో జారీ చేసిన ఉత్తర్వును ఉతకించుచూ, వాదించినదేమనగా, ఈ కోర్టు వారు పాస్ పోర్ట్స్ చట్టము, 1967లోని విభాగము 10ఎను యొక్క పరిధిని సవివరముగా పరిగణించి, ఒకసారి స్వాధీనము గూర్చి సంబంధిత మేజిస్ట్రేట్ కు నివేదిక ఇచ్చినపుడు, పాస్ పోర్ట్ అధికార్ల ఆధీనములో నున్నప్పటికీ పోలీసు అధికారి విధి నిర్వాహక అధికారిగా నుండునని తీర్మానించెను. అయిననూ, ప్రస్తుత కేసులోని వాస్తవాల పరంగా, పాస్ పోర్ట్ ను తేది.16-03-2020 నాడు స్వాధీన పర్చుకొనిరి. కానీ, హఠాత్తుగా కరోనా, కోవిడ్ -19 వచ్చినందున జాతీయ బంద్ ను సుమారు 2 నెలల వరకు అమలం చేయాలని ప్రకటించగా, దేశాంతా, గాడి తప్పిపోవలసి వచ్చెను. అట్టి బంద్ ద్వారా పిటిషనర్ లాభపడాలనే ప్రయత్నములో, పాస్ పోర్ట్స్ చట్టము, 1967 లోని విభాగము 10 (ఎ) ప్రకారము నాలుగు వారాల గడువు దాటిపోయినదని చెప్పుచున్నాడు.

16. ప్రభుత్వ సహాయ న్యాయవాది కొనసాగింపుగా ఇట్లనెను. నేర పరిశోధన పూర్తి కాబడి, చార్జ్ షీట్ దాఖలు చేయుటకు సిద్దపడు చుండగా, అదనముగా సంభవించిన పరిస్థితులు అధికారులు కట్టడి చేయలేకపోవుట వలన, పైన తెలిపినట్లు దాఖలు చేయలేక పోయిరి. మరియు తెలిపినదేమనగా గత సందర్బములో పిటిషనర్ యొక్క ప్రవర్తన గమనించినపుడు అతడు బెంగుళూరు నుండి విమానములో ఎగిరిపోయే ప్రయత్నము చేసెనని తెలిసినందున, ఒకవేళ పాస్ పార్ట్ ను విడుదల చేస్తే, పిటిషనర్ విదేశాలకు వెళ్ళిపోవును. అప్పుడు అతనిని పట్టుకొనుట కష్టమగునని లిఖిత పూర్వక బోధన ద్వారా తెలిపిరి.

17. ఇంకను న్యాయవాది ఇట్లు వాదించెను. పిటిషనరును అతని ఉద్యోగ అధికారి యుఎస్.ఎకు రామ్మని పిలిచెనని చెప్పినది నిజమని తెలియజేసే లిఖిత పూర్వక పత్రము లెవీయు ఈకోర్టులో దాఖలు చేయలేదు. ఆలాగున ప్రభుత్వ సహాయ న్యాయవాది వాదనలో, పిటిషనర్ ఎగిరిపోయే ప్రమాదమున్న కేసు అనియూ, కోర్టువారి జోక్యము దీనిలో కోరలేదని మనవి చేసెను.

18. పైన తెలిపిన విషయములను సముచితముగా పరిగణించి, కక్షిదారుల తరపున గల న్యాయవాదులు ఉటంకించిన గత తీర్పులను పరిశీలించిన పిదప, పోలీసు అధికారులు పాస్ పోర్టును స్వాధీన పర్చుకొని, దానిని 4 వారాల కంటే ఎక్కువ రోజులు వారి దగ్గరనే ఉంచుకొనుట పాస్ పోర్టును నిలిపి వేసినట్లుగును. కానీ, గౌరవనీయ సుప్రీం కోర్టు వారు 'సురేష్ నంద వర్సెస్ సి.బి.ఐ. (2008) 3ఎస్.సి.సి.

674లో జారీచేసిన తీర్పులో వెలువరించినట్లుగా, అట్లు పాస్ పోర్టును నిలుపుదల చేయుటకు అట్టి అధికారికి అధికారము ఇవ్వబడలేదు. మరియు ఈ కోర్టు వారు సర్వోన్నత న్యాయస్థానము వారు చేసిన శాసనమును బట్టియూ, విభాగము 457 సి.ఆర్.పిసితో సహ సిఆర్.పి.సి.లోని నిబంధనలు బట్టియూ, మరియు ఐ.ఎ.సంఖ్య. 1/2019 లోని డబ్ల్యూ.పి.సంఖ్య.22956/2019లో ఈ కోర్టు వారే ఇచ్చిన ఉత్తర్వును బట్టియూ, పోలీసు వారు స్వాధీన పర్చుకొన్న ఆస్తిని గూర్చి మేజిస్ట్రేట్ వారికి నివేదిక ఇచ్చిన తర్వాత అట్టి దానిని వారి వద్దే ఉంచు కొనునపుడు పోలీసులు వారు అట్టి ఆస్తికి సంరక్షుడుగా మాత్రమే ఉండుననియూ, అట్టి ఆస్తిని నిలిపి ఉంచుటను పోలీసు వారు రద్దు చేసిరని అనలేము. మరియు పాస్ పోర్టు దారుడు సంబంధిత కోర్టులో తన పాస్ పోర్టును విడుదల చేయమని దరఖాస్తు దాఖలు చేయవచ్చును.

19. ప్రస్తుత కేసులోని విషయాలు పరంగా, ప్రభుత్వ సహాయ న్యాయవాది నిష్పక్షపాతముగా తెలిపినట్లుగా, మూడవ ప్రతివాది అధికారి పాస్ పోర్టును స్వాధీన పర్చుకొనిన తరువాత కోవిడ్ –19 వలననూ మరి ముఖ్యముగా క్రిమినల్ కోర్ట్స్ లో పనిని నిలిపివేసినందుననూ, అట్టి పాస్ పోర్టును కోర్టుకు సమర్పించలేక పోయెను. సాధారణ పరిస్థితులలో, ఒకసారి పాస్ పోర్టును నాలుగు వారాల కంటే ఎక్కువ రోజులు అట్టి పెట్టినచో, అట్టి దానిని రద్దు చేసినట్లుగా భావించవలెను. మరియు అట్టి చర్య చట్ట రీత్యా అనుమతించబడదు. అయిననూ, పెండమిక్–కోవిడ్–19 వైరస్ పరిస్థితులను ఆటంక పర్చినందుననూ, అందువలన దేశమంతా నష్టపోయి నందుననూ, నాలుగు వారాల సమయమును ఇట్టి పరిస్థితుల దృష్ట్యా పరిగణిం చవలెను. పాస్ పోర్టు చట్టము, 1967లోని విభాగము 10–ఎ ప్రకారము 4 వారాల

గడువు అనుమతించ బడినందున, కేసులోని అంశములు తేది. 16-03-2020 నుండి ప్రారంభించబడినవి. మరియు సర్వోన్నత న్యాయస్థానము వారు ఆయా సమయములలో జారీ చేసిన వివిధ ఉత్తర్వులలోని సూత్రములు వర్తింపజేయుచూ, ఇన్ రీ: కాగ్నిజన్స్ ఫర్ ఎక్స్ టెన్షన్ ఆఫ్ టైమ్' కేసులో మరి ముఖ్యముగా, తేది.10-07-2020 నాటి ఉత్తర్వులో సర్వోన్నత న్యాయస్థానము వారు ఒక నిర్ధిష్టమైన చర్యను అమలు చేయుటకు సమయమును పొడిగించిరి. మరియు సర్వోన్నత న్యాయస్థానము వారు సాగుఫా అహ్మద్ & ఇతరులు వర్సెస్ అస్సాం ప్లేవుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు కేసులో, తేది.18-09-2020 నాడు జారీ చేసిన తీర్పులో సర్వోన్నత న్యాయస్థానము వారు, సుమోటో రిట్ పిటిషన్ (సివిల్) సంఖ్య.3/2020లో తేది. 23-03-2020న వెలువరించిన ఉత్తర్వు గూర్చి విశదీకరించిరి. వారు చెప్పిన దేమనగా అట్టి ఉత్తర్వు కాల వ్యవధిని తేది.15-03-2020 నుండి ప్రాంభించి, తదుపరి ఉత్తర్వు/ఉత్తర్వులు వెలువడు వరకు మాత్రమే వర్తించుననియూ, అంతే గాని, ఆలస్యము జరిగిన కాలమును మాఫీ చేయుటకు కాదని తీర్మానించెను. కోర్టులో పాస్ పోర్టు ను అప్పగించుటకు ప్రతివాది అధికార్లకు అట్టి చర్యను అమలు చేయుటకు ఇచ్చిన 4 వారాల సమయము కోర్టు పనిచేయుట మొదలు పెట్టిన సమయము వరకు పొడిగించబడునని స్పష్ట పర్చిరి. అయిననూ, కోర్టులు పనిచేయుట మొదలు పెట్టిన తర్వాత కూడా, ప్రతివాది –పోలీసు అధికార్లు 4 వారాల సమయములో పాస్ పోర్టును అప్పగించుటకు చర్య తీసుకొనుటలో విఫలమైతే, అట్టి చర్య పాస్ పోర్టును రద్దు చేసినట్లుగా భావించవలెను. ఎందుకనగా అట్లు చేయుటకు పోలీసు అధికార్లకు అధికారమియబడలేదు.

20. మరియు స్వాధీన నివేదిక క్రింద స్వాధీన పర్చబడిన పదార్ధము కోర్టుకు అప్పగించిన తర్వాత కూడా అది పాస్ పోర్టు విషయమైతే, స్వాధీనము చేసి కొనిన తర్వాత కోర్టులో అప్పగించినప్పటికీ, సి.ఆర్.పి.సి.లోని సెక్షన్ 104 ప్రకారము పాస్ పోర్టును రద్దు చేయుటకు కోర్టుకు కూడా అధికారము లేదు. సాధికారముగా మంజూరు చేయబడిన పాస్ పోర్టు ను రద్దు చేయగల అధికారము, పాస్ పోర్ట్స్ చట్టము, 1967 లోని విభాగము 10 (3) క్రింద పాస్ పోర్ట్స్ అధారిటీ వారికి ప్రత్యేకముగా ఇవ్వబడెను. ఎందుకనగా ప్రత్యేక చట్టమైన పాస్ పోర్టు చట్టము సాధారణ చట్టమైన సిఆర్.పి.సి. పై నెగ్గును. ఆ విధంగా, స్వాధీన ఆస్తిని కోర్టులో అప్పగించిన తర్వాత కూడా ప్రతివాది అధారిటీ తదుపరి చర్యగా, పాస్ పోర్టు అధారిటీ వారిని కలసి, పాస్ పోర్ట్స్ చట్టము, 1967 ప్రకారము పాస్ పోర్టు ను రద్దు చేయుట గూర్చి అనుమతి కొరవలెను. ఒకవేళ పాస్ పోర్టు చట్టము, 1967 లోని విభాగము 10లోని ఉప విభాగము (3) లో గల (ఎ) నుండి (హెచ్) వరకు గల క్లాజులలో వివరించిన షరతులు వర్తింప జేయబడినపుడు అట్టి సందర్భము ఏర్పడును. ఈ దశలో, మద్రాసు ఉన్నత న్యాయస్థానము వారు 'జేయబాలన్' కేసులో వెలువరించిన తీర్పు పిటిషనర్ కేసుకు తోడ్పడును. అట్టి తీర్పులోని పేరా 22 ఈ క్రింది విధముగా పరిశీలించబడెను:–

> " పిటిషనర్ చేసెనని ఆరోపించబడిన నేరము గూర్చిన ఎట్టి ప్రొసీడింగ్స్ కూడా ఇండియా లోనున్న ఏ కోర్టులోనూ పరిష్కారము కొరకు వేచి ఉండలేదు. కాబట్టి, కేసు క్లాజు (ఇ) క్రిందకు రాదు. నేరము గూర్చిన ఫిర్యాదు పరిశోధన విషయముగా మాత్రమే వేచివున్నది. చార్జిషీట్ దాఖలు చేయానంత వరకూ, భారత దేశములోని ఒక క్రిమినల్ కోర్టులో ప్రొసీడింగ్స్ పరిష్కారము కొరకు వేచివునదని చెప్పా జాలము."

21. పాస్ పోర్టు చట్టము, 1967 లోని సెక్షన్ 10 యొక్క ఉప విభాగము (3)లో ప్రత్యేకముగా చెప్పబడిన ఏదేని షరతుల క్రింద పాస్ పోర్టు అధారిటీ వారు పాస్ పోర్టును నిలిపివేయుటకు పాస్ పోర్టును వారి ఆధీనములోనికి భౌతికముగా తీసుకొనుట ఆజ్ఞాబద్ధము కాదు. మరియు దాని గూర్చి ప్రత్యేకముగా చెప్పబడలేదు. సెక్షన్ 10(3)లోని (ఎ) నుండి (హెచ్) వరకు గల క్లాజులలో విధించబడిన షరతుల పరిధిలోనికి వచ్చినపుడు, పాస్ పోర్టు అధారిటీ వారు పాస్ పోర్టు యజమాని యొక్క నివాసముతో నిమిత్తము లేకుండా అతని పాస్ పోర్టును పాస్ పోర్టు అధారిటీ వారి తృప్తి కొరకు రద్దు చేయవచ్చును. అయిననూ, పాస్ పోర్టును రద్దు చేయుటకు ఉత్తర్వు జారీ చేయక ముందు అధికారములు అట్టి వ్యక్తి తెలియ జేసే విషయము వినుటకు అతనికి అవకాశమియవలెను. పాస్ పోర్టును పిటిషనరుకు తిరిగి ఇచ్చినచో, అతనిని మరలా పట్టుకొనుట కష్టమని, ప్రతివాది – అధికార్ల యొక్క వాదనను ఈ కోర్టు వారు పైన తెలిపిన కారణముల వలన్ అంగీకరించారు. మరియు పాస్ పోర్టు అధారిటీ వారికి విస్తారమైన అధికారములు కలవు. కావున పిటిషనర్ భారత దేశముతో అప్పగింత ఒప్పందములు గానీ, ఏర్పాట్లు గానీ కలిగియుండని దేశాలకు పారిపోతే తప్ప, లేక అట్టి దేశాన్ని శరణు కోరితే తప్ప, అట్లు కాకపోయిననూ, ప్రతివాది యొక్క అట్టి భయమునకు ఆధారమైన కారణమేమియూ కనబడుట లేదు. పిటిషనర్ స్థలము/ తీరమున గల ఐ.టి. కంపెనీలో ఉద్యోగ వీసాపై పని చేయుచున్నాడని వాదించెను. మరియు అతని యొక్క మొత్తము వివరములు అతని ఉద్యోగ యజమానియా వద్ద లభించునని తెలిపెను. అనగా అతడు పనిచేయు స్థలము మరియు క్లైంట్ వివరములు మొదలగునవి. మరియు అతని ఉద్యోగ యజమాని పిలుపుపై ఉద్యోగిని మళ్ళించి, అతడున్న ఏ ప్రదేశము నుండియైనను దేశము నుండి వెళ్ళగొట్టబడును.

22. ప్రస్తుత కేసులోని వాస్తవాల ప్రకారము, ఒకవేళ ప్రతివాది-అధికార్లు పిటిషనర్ ఒక ఫ్లైట్ రిస్క్ అని (ఎగిరిపోయే ప్రమాదము) భయపడితే, ఆ అధికార్లు సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించి, అతని బెయిల్ ను రద్దు చేయాలని, లేక అట్లు మంజూరు చేసిన బెయిల్ షరతులను మార్చుటకు/సవరణ చేయుట కొరకు దరఖాస్తు నివ్వవలెననియూ, అప్పుడు కోర్టువారు సి.ఆర్.పి.సి.లోని విభాగము 437 ప్రకారము అధికారమునుపయోగించి, బెయిల్ మంజూరు కొరకు విధించిన షరతు ననుసరించి, పిటిషనర్  కేసులోని పరిశీధన, విచారణ కొరకు, తన హాజరును ధృవ పర్చుటకు లొంగిపోవుట /పాస్ పోర్టును అప్పగించుటకు ఆదేశాలిచ్చును. ఆ పరిస్థితిలో పాస్ పోర్టు చట్టము, 1967 లోని విభాగము 10 (3)లోని నిబంధనలు వర్తించవు.

23. పైన తెలిపిన విధముగా, ఈ కోర్టు వారి తుది నిర్ణయాల దృష్ట్యా, ఈ క్రింది ఆదేశములతో రిట్ పిటిషన్ పరిష్కరించబడెను.

ఎ) 3వ ప్రతివాది అధారిటీ సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులో ఇప్పటికే పాస్ పోర్టును అప్పగించి ఉంటే, పిటిషనర్ సంబంధిత కోర్టు వారికి తన పాస్ పోర్టు విడుదల కొరకు యధేచ్ఛగా దరఖాస్తును ఇవ్వవచ్చును. అట్టి దరఖాస్తును దాని యోగ్యతపై పరిగణించవలెను.

బి) మరియు ఒకవేళ నేరము గూర్చి పరిశోధన పూర్తి కాబడి, చార్జిషీట్ దాఖలు  చేయబడితే, ప్రతివాది-అధికారిటీ,  పాస్ పోర్టు అధారిటీ వారిని కలిసి, పాస్  పోర్ట్స్ చట్టము, 1967లోని విభాగము 10(3) క్రింద పాస్ పోర్టు ను నిలిపి వేయాలని కొరవచ్చును. ఒకవేళ అధికార్లు ఆ విధముగా కోరినపుడు, అటువంటి పరిస్థితిలో  భారతదేశములోని క్రిమినల్ కోర్టులో కేసు వ్యవహారములు ఇంకనూ కొనసాగుచున్నవని వాదించవచ్చును.

సి) ఇట్టి సంఘటనలో, ఒక వేళ తేది.16-03-2020 నాడు పాస్ పోర్టును స్వాధీనము చేసికొనిన తర్వాత,  తదుపరి  చర్యలుగా, కోర్టులో పాస్ పోర్టు అప్పగించుట, నేరము గూర్చి చార్జి

షీట్ దాఖలు చేయుట, మరియు పాస్ పోర్టు చట్టము 1967 లోని విభాగము 10(ఎ) లో విధించిన నాలుగు వారాల గడువులోగా, లేక సర్వోన్నత న్యాయస్థానము వారు సుమోటో రిట్ పిటిషన్ (సివిల్) సంఖ్య.3/2020లో విధించిన సూత్రము ప్రకారము లాక్ డౌన్ సమయము ముగిసిన తర్వాత పాస్ పోర్టు అధారిటీ వారు పిటిషనర్ యొక్క పాస్ పోర్టు ను నిలిపి వేయాలని కోరుట, చేయకపోతే, 3వ ప్రతివాది– అధారిటీ వారికి పిటిషనర్ యొక్క పాస్ పోర్టును వారి వద్ద వుంచుకొనుటకు వారికి అధికారము లేదు. కావున అట్టిది వారి వద్ద ఉంచుకొనుట అట్టి అధికార్లు పాస్ పోర్టును రద్దు చేసినట్లుగా భావించతగును. పరిస్థితి ఆవిధముగా ఉంటే, 3వ ప్రతివాది అధారిటీ, పాస్ పోర్టు నెం. పి.ఐ.ఎన్.డి.జె 8965303 ను పిటిషనరుకు తిరిగి ఇచ్చివేయాలని ఆదేశించడమైనది.

24. ఏది ఏమైననూ, ఈ కోర్టు వారు పిటిషనరుకు వ్యతిరేకముగా జారీ కాబడిన లుక్ అవుట్ (నిఘూ) నోటీసుకు పరిశీలించుట గానీ, దాని గూర్చి ఎటువంటి అభిప్రాయమును వ్యక్త పర్చుట గానీ, చేయలేదు, ఎందుకనగా, ప్రస్తుత రిట్ పిటిషనులో ప్రతివాది ఆధారిటీ వారు పిటిషనరు యొక్క పాస్ పోర్టును స్వాధీనము చేసికొని, వారి వద్దనే ఉంచుకొనుట గూర్చి మాత్రమే సవాలు చేసిరి.

25. ఈ తుది ఉత్తర్వు ద్వారా, ఇతరత్రా అప్లికేషన్లు ఏవైనా ఉన్నచో, అవి కూడా పరిష్కరించబడెను.

____________

న్యాయమూర్తి

టి.వినోద్ కుమార్

తేది: 09–11–2020.